RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 105 పేజీలు - 08 శుక్రవారం 13 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే...

అప్పడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

ఇరాన్ విషయంలో దుందుడుకు

చర్యలు అంగీకరించం

ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం

పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి

మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు




## హార్మ్యజ్ జలసంధి మూసే ఉంచుతాం

అమెరికాపై ప్రతీకార

దాడులు ఆగవు

పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి

ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన

ప్రసారం చేసిన

ఇరాన్ టెలివిజన్




## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

హర్మ్యూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక

క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్

ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక




## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

పోలీస్ శాఖలో దశలవారీగా

ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి

ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12:** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ మిగతా2లో...

## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం

దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు



**తొలి అక్షరం/యాదాద్రి,మార్చి 12:** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మిగతా2లో...



## స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం

తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 12:** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది.

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి రిలీఫ్..

- తెలంగాణ, ఏపీకి వర్ష సూచన




## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12 :** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా2లో...



## 14 నుంచి పదోతరగతి పరీక్షలు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన

ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12:** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు మిగతా2లో...

## 16 నుంచి ఒంటిపూట బడులు

- ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12 :** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగు తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మిగతా2లో...

## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12:** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, మిగతా2లో...



# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే...

**తొలి అక్షరం/టెహ్రాన్,మార్చి 12:** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు.

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు.

జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఎఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా..?

- ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 12:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయలు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు.ప్రభుత్వ తీరు వల్ల బెనిఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్ట్రాల్లో వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమీషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

# 16 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# 14 నుంచి పదోతరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

(మొదటి పేజీ తరువాయి)

చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# హోర్ముజ్ జలసంధి మూసే ఉంచుతాం

**తొలి అక్షరం/టెహ్రాన్,మార్చి 12:** ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ కొత్త సుప్రీం నాయకుడు మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు. హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని స్పష్టం చేశారు. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొజ్తాబా ఖమేనీ తొలిసారి బహిరంగ సందేశాన్ని గురువారం విడుదల చేశారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు.కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మొజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

**తొలి అక్షరం/ముంబై,మార్చి 12:** అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే ఇరాన్ ఆధీనంలోని హోర్మూజ్ జలసంధిని ఒక ఆయిల్ ట్యాంకర్ సురక్షితంగా దాటింది. క్షిపణులు, డ్రోన్ దాడుల నుంచి తప్పించుకుని భారత్ చేరుకున్నది. లైబీరియా జెండా కలిగిన చమురు ట్యాంకర్ షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ బుధవారం ఉదయం ముంబై పోర్ట్‌కు చేరుకున్నది. మార్చి 1న సౌదీ అరేబియాలోని రాస్ తనురా షిప్‌యార్డ్ నుంచి ఇది బయలు దేరింది. 1,35,335 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు దిగుమతి చేసింది. కాగా, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కీలకమైన హోర్మూజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. తమ అనుమతి లేకుండా ఈ మార్గంగుండా వెళ్లే నౌకలపై దాడులు చేస్తామని హెచ్చరించింది. దీంతో హోర్మూజ్ జలసంధికి ఇరువైపులా అనేక ఆయిల్ ట్యాంకర్లు, కార్గో షిప్‌లు నిలిచిపోయాయి.మరోవైపు అమెరికాతో సహా పలు దేశాలకు చెందిన కొన్ని ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఇలాంటి యుద్ధ పరిస్థితుల్లో లైబీరియా ఆయిల్ ట్యాంకర్ చాకచక్యంగా హోర్మూజ్ జలసంధిని దాటింది. ముంబై పోర్ట్‌లోని జవహర్ ద్వీప్ టెర్మినల్‌కు బుధవారం ఉదయం సురక్షితంగా చేరుకున్నది. దేశంలో చమురు సంక్షోభం నెలకొన్న తరుణంలో తొలి ఆయిల్ ట్యాంకర్ భారత్ చేరడం ఊరట నిచ్చింది.

# స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వి వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇష్టపికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి రిలీఫ్..

**తొలి అక్షరం/అమరావతి,మార్చి 12:** పెరుగుతున్న ఎండలతో అల్లాడుతున్న తెలంగాణకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఎండల నుంచి రాబోయే రోజుల్లో స్వల్ప ఉపశమనం కలగనుందని తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ నెల 23 వరకు అనేక జిల్లాల్లో ఇలాంటి పరిస్థితే ఉండొచ్చని ఐఎండీ వివరించింది.ఐఎండీ ప్రకారం.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయి. తూర్పు, ఉత్తర తెలంగాణలలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఈదురు గాలులతోపాటు, భారీ వర్షపాతం కూడా నమోదవ్వొచ్చు. పెరుగుతున్న సగటు ఉష్ణోగ్రతలతోపాటు తేమశాతం పెరగడం కూడా ఈ మార్పులకు కారణాలుగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే, వర్షాలు పడేవరకు ఎండల ప్రభావం ఎక్కువగానే ఉండనుంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ నెల 14 వరకు ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మరోవైపు, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంగనర్, మహబూబ్ నగర్ జిల్లాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఇదేరకమైన వాతావరణం ఉండనుందని ఐఎండీ సైంటిస్టులు అంటున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ ప్రభావంతో కోస్తా తీరంలో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో ఈ నెల 15 నుంచి 17 వరకు వాతావరణం చల్లగా ఉండి, పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది.


# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 12:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల దశరథ కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ మాజీ సర్పంచ్ ఆవుల పద్మ నరసింహ గ్రామ పెద్దలు మస్క్ బాబు ఆవుల పర్వతాలు నోముల నరసింహ ఆవుల రామకృష్ణ ముత్యాల సాయిలు నోముల యాదగిరి ముత్యాల బిక్షం నోముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:**
వరంగల్ జిల్లా నెక్కొండ మండలముచెరువు ముందరి తండ గ్రామ పంచాయతి పరిధిలోని గాంగ్య తండలో నూతన వధూవరులైన అంగోతు లాల్సింగ్ కుమార్తె పూజ – విశాల్ ను ఆశీర్వదించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను ఉప సర్పచ్ ముడు మంగమ్మ – రాజేందర్, వార్డు సభ్యులు అంగోతు విజేందర్, గుగులోతు సరోజ,& పాల్తీయ బాలు, సురేష్,నరేష్, మనోజ, మూడు జాని, సక్రు, భూక్యా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వేల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 12:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన ముత్యాల దానయ్య తండ్రి వీరయ్య గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురై కాలు విరిగి విరిగినది అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి మానవత్వం చాటుకొని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారు

## శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- హాజరైన రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/రంగారెడ్డి,మార్చి 12:** శంషాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిమ్స్ హాస్పిటల్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,తదితరులు హాజరయ్యారు. లిమ్స్ ఆసుపత్రి యజమాని డాక్టర్ రామరాజు ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి వైద్య సేవలో భాగస్వాములు కావాలని పేద ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పలువురు ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా పలువురికి యాజమాన్యం ఘనంగా సన్మాన సత్కారాలు చేసింది.



# గురువుపై మమకారం.. తనయుడికి 'సుధాకర్ రావు'గా నామకరణం!

### రాజకీయ గురువు రెండో వర్ధంతి వేళ బత్తిని అనిల్ భావోద్వేగం

### హాస్పిటల్ సేవ నుంచి రాజకీయ ఓనమాల వరకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 12:** "గురువు అంటే కేవలం దారి చూపించేవాడు మాత్రమే కాదు.. ఆ దారిలో ఎలా నడవాలో నేర్పే నిరంతర కాంతిరేఖ" అని నిరూపించారు నెల్లికుదురు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తిని అనిల్. తన రాజకీయ గురువు, దివంగత నేత డాక్టర్ సుధాకర్ రావు రెండో వర్ధంతి సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ అనిల్ అత్యంత భావోద్వేగానికి లోనయ్యారు. **అడుగులో అడుగేసి.. ఆశయాల బాటలో..** ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన బత్తిని అనిల్, గతంలో హాస్పిటల్ సేవల్లో ఉన్న సమయం నుండి సుధాకర్ రావుతో సాన్నిహిత్యం కలిగి ఉండేవారు. "ప్రజా సేవ అంటే ఏమిటి? రాజకీయాల్లో విలువలతో ఎలా ముందుకు సాగాలి? సామాన్యుడి కష్టాన్ని తన కష్టంగా ఎలా భావించాలి?" అనే అంశాలను సుధాకర్ రావు తనకు స్వయంగా నేర్పించారని అనిల్ గుర్తుచేసుకున్నారు. ఒక వ్యక్తిగా, ఒక నాయకుడిగా తనను తీర్చిదిద్దిన మహానేత పట్ల కృతజ్ఞతగా తన కుమారుడికి 'సుధాకర్ రావు' అని పేరు పెట్టి తన భక్తిని చాటుకున్నారు. **మర్చిపోలేని ఆశీర్వాదం:** ఈ సందర్భంగా అనిల్ ఒక అద్భుతమైన జ్ఞాపకాన్ని పంచుకున్నారు. "నా కుమారుడి పుట్టినరోజు వేడుకకు సుధాకర్ రావు స్వయంగా విచ్చేశారు. బాబు పేరు అడగగా.. మీ పేరే పెట్టాను అని చెప్పగానే ఆయన ఎంతో మురిసిపోయారు. నా కుమారుడిని ఎత్తుకుని ఆశీర్వదిస్తూ.. 'వీడు భవిష్యత్తులో గొప్ప ప్రజా నాయకుడు అవుతాడు, అద్భుతమైన స్థాయికి ఎదుగుతాడు, నువ్వేం భయపడకు' అని ధైర్యం చెప్పారు. ఆ మాటలు నా చెవుల్లో ఇప్పటికీ మారుమోగుతూనే ఉన్నాయి" అని అనిల్ కంటతడి పెట్టారు. **చెరిగిపోని జ్ఞాపకం.. వీడని బంధం:** సుధాకర్ రావు సాదాసీదా జీవనం, నిరంతర ప్రజా శ్రేయస్సు పట్ల ఆయనకున్న తపన నేటి తరానికి ఆదర్శమని అనిల్ పేర్కొన్నారు. గురువు చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తాను ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. ఒక నాయకుడిపై కార్యకర్తకు ఉండే అభిమానం పేరుగా మారి, ఆ పేరు ఒక తరానికి స్ఫూర్తిగా నిలవడం స్థానికంగా అందరినీ కదిలించింది.

# పేకాట శిబిరంపై పోలీసుల 'మెరుపు' దాడి!

### నలుగురు జూదగాళ్ల అరెస్ట్.. రూ. 17,700 నగదు స్వాధీనం

### 3 బైకులు, 3 సెల్‌ఫోన్లు సీజ్.. మరో ఇద్దరు పరారీ

### అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం: ఎస్సై సురేష్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 12:** సరదా కోసం మొదలై సంసారాలను రోడ్డున పడేసే పేకాట వ్యసనంపై నర్సింహులపేట పోలీసులు ఉక్కుపాదం మోపారు. రహస్యంగా సాగుతున్న జూద కేంద్రంపై మెరుపు దాడి చేసి ముగ్గురు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. గురువారం మండల పరిధిలోని పెద్ద నాగారం స్టేజీ సమీపంలో జరిగిన ఈ దాడి స్థానికంగా కలకలం రేపింది. **వివరాల్లోకి వెళ్తే..** పెద్ద నాగారం స్టేజీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గుమిగూడి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్సై సురేష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసులను చూడగానే జూదగాళ్లు దిక్కుతోచక పరుగులు తీశారు. వారిలో ఇద్దరు తప్పించుకోగా, మిగిలిన నలుగురు నిందితులు 1. భూక్య హుస్సేన్ (పూసల తండా), 2. అజ్మీర సురేష్, 3. భూక్య సుమన్, 4. అజ్మీర సురేష్‌లను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. **నగదు, వాహనాలు సీజ్:** పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ. 17,700 నగదు, మూడు మోటార్ సైకిళ్లు, మరియు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. **వ్యసనాలకు దూరంగా ఉండాలి – ఎస్సై హెచ్చరిక:** ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. జూదం వల్ల ఆర్థిక ఇబ్బందులే కాకుండా కుటుంబాల్లో చిచ్చు రేగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "మండలంలో పేకాట, మట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టం. చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలి" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 15న హమాలీ మహాగర్జనను జయప్రదం చేయండి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ కొద్ది మంది అమాలి కార్మికులతో 2016 లో పురుడు పోసుకొని నేడు అతిపెద్ద యూనియన్ గా ఏర్పడింది. 30 జిల్లాలలో మా సంఘం పనిచేస్తుంది వేలాదిమంది సభ్యులతో బలమైన నిర్మాణం కలిగి ఉన్నది కార్మికులు అనేక సమస్యలతో కొన్నిచోట్ల పిఎఫ్ ఈఎస్ఐ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా అమాలి కార్మికులు పనిచేస్తున్నారు లోడింగ్ అన్లోడింగ్ రంగాలలో నిత్యం శ్రమ చేస్తూ సరుకులు రవాణాలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హమాలీలు కీలక పాత్ర పోషిస్తున్నారు మార్కెట్ యార్డులు గిడ్డంగులు గుడిసెట్ పార్టీలాజార్స్ గోదాములలో లిక్కర్ గోదాములలో సిమెంట్ షాపులలో బజారులలో రైస్ మిల్ పిల్లల్లో ధాన్యం సేకరణ కేంద్రాలలో ట్రాన్స్పోర్ట్ లాంటి పలు వ్యాపార సంస్థలలో ఈ కార్మికుల పనిచేస్తుంటారు కార్మిక కుటుంబాలలో ఆదాయాలు పెరగడం లేదు తీవ్రమైన శారీరక శ్రమ చేస్తూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయి అని ఎన్నో కలలు కన్నా కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 10 ఏళ్ల హమాలీలను అసలు పట్టించుకోలేదు హమాలీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం లేదు ఇతర రాష్ట్రాల్లో పోలిస్తే మన రాష్ట్రంలో కార్మికులకు తక్కువ వేతనం ఇస్తున్నారు ఈ నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మండల కేంద్రాల్లో హమాలీల కోసం కాలనీలను ఏర్పాటు చేసి గృహ నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ వెలుగులో కాంగ్రెస్ పై నమ్మకంతో హవాలి హెల్పర్ బోర్డు కోసం మార్చి 15న హమాలీ మహా గర్జన విజయవంతం చేయాలని కార్మికులకు ప్రజలకు మేధావులకు పిలుపునిస్తున్నాం ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రి వివేక్ వెంకటస్వామి,శీతక్క,నాయిని రాజేందర్ రెడ్డి కోదండరామ రెడ్డి ప్రొఫెసర్ కాసిం పాల్గొంటారు. కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో గుంటి సామ్రాజ్యం తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,కూర వెంకట్ ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు,రమేష్ రాజబోయిన యాకయ్య జిల్లా అధ్యక్షుడు,గోనే సదానందం జిల్లా ప్రధాన కార్యదర్శి,పిట్టా కరుణాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత

- పిట్టకల్ బోడ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ సూర్య



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిట్టకల్ బోడ్ తండా గ్రామ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లోభాగంగా గ్రామ పరిసర ప్రాంతాల్లోని పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గ్రామ ప్రగతిలో పాలుపంచుకోవాలని డ్రైనేజీ వ్యవస్థ మరియు వార్డు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమాలను సిబ్బందిచే పరిశుభ్రంగా నిర్వహించడం జరిగింది.



# నిర్దేశిత లక్ష్యంతో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కృషి...

- రూ.1 కోటి 35 లక్షల రూపాయల పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన..
- ప్రజల మధ్యలోనే పాలన సాగిస్తూ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం - వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిని నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం, స్థానిక అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. గురువారం 1వ డివిజన్ పరిధిలో రూ. 1.35 కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి డివిజన్‌లో ప్రారంభించిన పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎ బి సి కేటగిరీలుగా గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులతో సమన్వయం చేస్తూ వర్ధన్నపేట నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. డివిజన్‌లలో కార్పొరేటర్లు,స్థానిక నాయకత్వం ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణకుమారి,కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్,కాంగ్రెస్ నాయకులు కొంక హరిబాబు,గడ్డం శివరాం ప్రసాద్,చిర్ర రాము,రవి యాదవ్,నన్నబోయిన రమేష్ యాదవ్,అరుణ్,కమలాకర్ తో పాటు డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి లింగయ్య మాజీ శాసనసభ్యులు

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 12:** రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గంగాపురం యాదయ్య గౌడ్ కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.రామన్నపేట మండలం తుమ్మలగూడెం (ఇంద్రపాలనగరం) గ్రామానికి చెందిన వరికుప్పల రమేష్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఆమేర్ ఉప సర్పంచ్ .చొప్పరి నరసింహ వార్డ్ మెంబర్ .వరికుప్పల స్వామి నాయకులు జాల అమరేందర్ రెడ్డి బొలుగుల కృష్ణ చెరుకు ఉపేందర్ అంతటి .మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లి స్వర్ణను సన్మానించిన హనుమకొండ & వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు..



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ చైర్మన్ గా ఎర్రబెల్లి స్వర్ణ నియామకమైన సందర్భంగా వారి స్వగృహంలో ఎర్రబెల్లి స్వర్ణను హనుమకొండ,వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, కే. పార్వతమ్మ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు & జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 12:** జనంపల్లి గ్రామ కాంగ్రెస్‌లి పార్టీ అధ్యక్షుడు చలమల్ల లింగారెడ్డి కుమార్తె అఖిల రెడ్డి వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.


## స్వర్గపురి రథం ప్రారంభించిన సర్పంచ్ విక్రమ్

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 12:** ఈర్లపల్లి (శివగల్ల )నర్సింహ జ్ఞాపకార్థం వారి కుమారుడు శివగల్ల శ్రీనివాస్ ఇంద్రపాలనగరానికి గత 7సంవత్సరాల క్రితం అందచేసిన స్వర్గపురిరథం గత రెండు సంవత్సరాలనుండి శితిలావస్థకు చేరు కోగా గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ధాత శ్రీనివాస్ చొరవ తీసుకొని సుమారు 1లక్ష 20వేల రూ. లతో రిపేర్ చేయించి మళ్ళీ వినియోగం లోకి తీసుకురావడం జరిగింది కావున గ్రామ మరియు పరిసరప్రాంత గ్రామ ప్రజలు నిర్వహణ ఖర్చులు చెల్లించి వినియోగించు కోగలరని మనవి.




## ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా సర్పంచ్‌ల సమావేశం

**● గ్రామాభివృద్ధిపై సర్పంచ్‌లకు కలెక్టర్ దిశానిర్దేశం**




**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి12:** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని పలు గ్రామాల సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన వంటి అంశాలపై పలు సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు గ్రామస్థాయిలో చురుకైన పాత్ర పోషించాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో ఏలికట్ట సర్పంచ్ వాకిటి నవకిరణి, అన్నారం సర్పంచ్ లవణ్య, రాయికల్ సర్పంచ్ జ్యోతి, దేవునిపల్లి సర్పంచ్ లలిత, రామేశ్వరం సర్పంచ్ మానస తదితరులు పాల్గొని కలెక్టర్ సూచనలు, మార్గదర్శ కాలను శ్రద్ధగా విన్నారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్‌లు తెలిపారు.

## చైతన్యం ద్వారానే వినియోగదారుల మోసాలను అరికట్టవచ్చు

**● హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.**



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కన్జ్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ రచించిన వినియోగదారుల హక్కుల చైతన్య కరపత్రికను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రతన్ సింగ్ ఠాగూర్ గత 40 సంవత్సరాలుగా వినియోగ దారుల హక్కుల కోసం ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈనాటి ఈ కరపత్రంలో ,"వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2009" వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం మోస మోసపూరిత ప్రకటనలు (ఇందులో పాల్గొన్న సెలబ్రిటీలపై జరిమానా,జైలు శిక్ష తదితరాంశాలు) హానికరమైన కల్తీలు,ఆన్లైన్ విక్రయాలు,మోసాలను వినియోదారులు ఈ చట్టం ద్వారా తమకు తాము ఎలా కాపాడుకోవాలో సవివరంగా ఈ కరపత్రంలో రూపొందించడం జరిగిందని 78 సం వయసులో కూడా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నానని ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై ఆహ్వాన కలిగి మిమ్ములను మీరు రక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి & స్టేట్ కన్జ్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు,విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్,కన్జ్యూమర్ ఆక్టివిటీస్ డాక్టర్ జగదీష్ ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకై హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి12:** తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేక్ష్య కార్యాచరణ ప్రకటించి, అమలు చేయాలని ఈ నెల 14 న , శనివారం నాడు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సమైక్య ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలంగాణ ఉద్యమ కారులను, ఉద్యమ సంఘాలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల వీరోచిత పోరాటం, అమరుల త్యాగ ఫలితం గా ఏర్పడిన తెలంగాణాలో నేటికి ఉద్యమ కారులకు సరైన గౌరవం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుపై కోడా నేటికి సరైన ప్రణాళిక లేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో హామీల అమలుకై కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని, లేని పక్షంలో "తెలంగాణ సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ దేశాయ్" ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.. తెలంగాణ సమాఖ్య లో విద్యావంతులు, న్యాయ నిపుణులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు భాగస్వామ్యంగా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ కారుల సంక్షేమంపై చర్చించనున్నట్లు తెలిపారు. కనుక ఈ సమావేశంలో ఉద్యమ కారులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళికలో భాగంగా శిక్షణ పూర్తయిన సర్పంచులు

**● నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధించి సర్పంచులకు ప్రభుత్వ పరంగా శిక్షణ కార్యక్రమం మరియపురం గ్రామంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మరియు చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్,పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా నాయక్,సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారు పెళ్లి వినాయకుమారి -శ్రీనివాస్ రావు, అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోషా -శ్రవణ్, తొపనపల్లి చాగంటి మమత,పిట్టకాల బొడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య,చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోత్ మంగమ్మ- శ్రీనివాస్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులు.

**● చిన్న కొర్పోల్ ఉమ్మడి గ్రామ పంచాయతీల సర్పంచులు బానోత్ అనిత -బద్రునాయక్, కున్సోత్ మంగమ్మ శ్రీనివాస్.**




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియపురం ఎస్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సును రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, నర్సంపేట చైర్పర్సన్ లు సారంగపాణి, పెండ్యాల లక్ష్మీ, డిసిపి అంకిత్ కుమార్ , డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆదనవు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, చిన్న కోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత - భద్రు& చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను , ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ ఘటిక అజయ్ కుమార్

**● నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య**




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీ గాంగ్య తండా బీ ఆర్ యస్ పార్టీ నాయకులు అంగోతు లాల్ సింగ్ కుమార్తె పూజా- విశాల్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ గారు, నెక్కొండ మండల బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య , సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ,అప్పలరావు పేట మాజీ సర్పంచ్ వద్దే సురేష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, చెరువు ముందరి తండా మాజీ సర్పంచ్ బాలు, చిన్నకోర్పోల్ మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి,చిన్నకోర్పోల్ ఉప సర్పంచ్ తొగరు వకన్న,సూరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ధరవత్ శివరాం,మాజీ ఉప సర్పంచ్ దొమ్మటి పురుషోత్తం,సూరిపల్లి యూత్ అధ్యక్షులు కట్కూరి ఉమేష్,గై సంపత్, చింతల అశోక్,యాసరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి,తుమ్మలను కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకం అనంతరం గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ, మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య ఈ సందర్భంగా మంత్రులు స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ గుండేటి నరేందర్,సీనియర్ నాయకులు నల్గొండ రమేష్,తోట హరీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ప్రారంభించిన జోయాలుక్కాస్ 2వ షోరూమ్

### అద్భుతమైన షోరూమ్‌లను ప్రారంభించి తమ ఉనికిని మరింత బలోపేతం చేసింది.

### మార్చి 29 వరకు తయారీ ఛార్జీలపై ఫ్లాట్ 40% తగ్గింపుతో ప్రారంభ ఆఫర్

### గోల్డ్ షోరూంను ప్రారంభించిన మంత్రి సురేఖ,ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ నక్కలగుట్ట లో నూతనంగా ప్రారంభమైన జోయాలుక్కాస్ గోల్డ్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ,పర్యావరణ & దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు లు పాల్గొన్నారు.తొలుత రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం యాజమాన్యం మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,నాగరాజు లను శాలువాతో సత్కరించి సన్మానించారు.అనంతరం షోరూం లో నిర్వహించిన ఫ్యాషన్ షో ను తిలకించిన మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,నాగరాజు లు నిర్వాహకులకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్,జోయాలుక్కాస్, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో వరుసగా మూడు రోజుల్లో నాలుగు కొత్త షోరూమ్‌ల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది.ఇది భారతదేశంలో వారి విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయి కొత్తగా ప్రారంభించే వాటిలో వరంగల్‌లో రెండవ షోరూమ్ మార్చి 12, గురువారం ఉదయం 11 గంటలకు,విజయనగరంలో సరికొత్త షోరూమ్ మార్చి 13న ఉదయం 11 గంటలకు,శ్రీకాకుళంలో శుక్రవారం, మార్చి 13న సాయంత్రం 5 గంటలకు,గుంటూరులో రెండవ షోరూమ్ మార్చి 14, శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించబడతాయి.ఈ వేగవంతమైన విస్తరణ ప్రాంతంలో పెరుగుతున్న కస్టమర్ డిమాండ్‌ను అందుకోవడానికి బ్రాండ్ యొక్క బలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది.జోయాలుక్కాస్ యొక్క ప్రత్యేకమైన రిటైల్ భావనకు అనుగుణంగా కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్‌ను ఆధునిక ఇంటీరియర్‌లు,విశాలమైన లేఅవుట్‌లు,అత్యుత్తమ సౌకర్యాలతో వినియోగదారులకు సులభమైన,సౌకర్యవంతమైన షాపింగ్ అనుభూతిని అందించేలా రూపొందించారు.వినియోగదారులు ఒకే చోట బంగారం,వజ్రాలు,విలువైన రాళ్ళు,ప్లాటినం వివాహ ఆభరణాల విస్తృత శ్రేణిని చూడవచ్చు.వ్యక్తిగతీకరించిన సేవల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఈ బ్రాండ్ గుర్తింపు పొందింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని,జోయాలుక్కాస్ మార్చి 29 వరకు మాత్రమే,తయారీ ఛార్జీలపై ఫ్లాట్ 40% తగ్గింపుతో ఒక పరిమిత కాలపు ప్రారంభ ఆఫర్‌ను అందిస్తోంది,వినియోగదారులకు అద్భుతమైన విలువతో శాశ్వతమైన ఆభరణాల సృష్టిలో పెట్టుబడి పెట్టడానికి ఒక ఆకర్షణీయమైన అవకాశాన్ని కల్పిస్తోంది.జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ కొత్త ప్రారంభోత్సవాల గురించి ప్రకటిస్తూ, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో 3 రోజుల్లో నాలుగు కొత్త షోరూమ్‌లను ప్రారంభించడం ద్వారా మా ఉనికిని మరింత బలోపేతం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. మా వినియోగదారుల నిరంతర విశ్వాసం మరియు ఆదరణ మా వృద్ధికి చోదక శక్తిగా ఉన్నాయి. ప్రతి షోరూమ్‌ను అత్యుత్తమ నాణ్యత వినూత్న డిజైన్‌లు మరియు శ్రద్ధగల సేవ కలయికతో ప్రపంచ స్థాయి నగల కొనుగోలు అనుభవాన్ని అందించడానికి జాగ్రత్తగా రూపొందించబడింది. వినియోగదారులకు స్వాగతం పలకడానికి మరియు ఈ ప్రత్యేక మైలురాయిని కలిసి జరుపుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాము.ఈ కొత్త చేర్పులతో,జోయాలుక్కాస్ తన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నగల అనుభవాన్ని ముఖ్యమైన మార్కెట్‌లలోని వినియోగదారులకు మరింత చేరువ చేస్తూ ఈ ప్రాంతంలో అత్యంత విశ్వసనీయమైన నగల వ్యాపారులలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు,వ్యాపార వేత్తలు అభిమానులు పాల్గొన్నారు.









# ఆర్యవైశ్యుల శక్తి అపారం

- జయాపజయాలను ప్రభావితం చేయగలరు
- వాసవీ పారాయణం ప్రపంచ రికార్డు సృష్టించాలి







**తొలి అక్షరం /మేడిపల్లి /మార్చి 12:** ఆర్యవైశ్యుల శక్తి అపారం..వారు తలచుకుంటే రాజకీయాలను , జయాపజయాలను ప్రభావితం చేయగలరని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వారు రాజకీయాల్లో ఎదగాలన్నారు. ప్రపంచ రికార్డు సృష్టించే స్థాయిలో ఆర్యవైశ్యులు వాసవి మాత పారాయణం చేయ తలపెట్టడం హర్షణీయమని అన్నారు. ఎల్బీ స్టేడియం దద్దరిల్లేలా నలభై వేల మందితో... భవిష్యత్తులో ఎవరూ చేయలేని విధంగా వాసవీమాత పారాయణం చేయాలన్నారు. ఆ రికార్డు కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని తెలిపారు శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం పేరిట 22న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సామూహిక పారాయణానికి సంబంధించి గురువారం బంజారా హిల్స్ పార్క్ హోటల్ కర్టెన్ రెయిజర్ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త ఆధ్వర్యం లో జరిగిన మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత సంకల్పాన్ని కొనియాడారు. . శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం విజయవంతం కావాలని ఐ అండ్ పీ ఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక ఆకాంక్షించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కాల్వ సుజాత మాట్లాడుతూ 21,000 మందితో సామూహిక పారాయణానికి వైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అందుకు తగిన ఏర్పాటు చేశామని వెల్లడించారు ఈ పారాయణం ప్రపంచ రికార్డు కాబోతోందని అన్నారు. ప్రముఖ కవి శ్రీనివాస్ రచించిన 102 చరణాల వాసవీ మాత స్తుతి గీతాన్ని ఆలపించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కొణిజేటి సుబ్బారావు, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, చీకోటి ప్రవీణ్ , కాచం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శ్రీదేవి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చల్లా రగోతం రెడ్డి,పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పరీక్షలను పట్టుదలతో చదివి మంచి మార్పులు సాధించాలని, అదేవిధంగా విద్యార్థులందరూ పదవ తరగతిని వారికి తొలి మెట్టుగా భావించి మంచి ఉన్నతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు వారి యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని మంచి మంచి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు పరీక్షలు రాసే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్, మరియు హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వాణిజ్య సంస్థలపై ఆకస్మిక దాడులు

- 60 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్రపౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు గురువారం హన్మకొండ నగరంలోని వాణిజ్య సంస్థలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీలలో వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న 60 గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించినందుకు సంబంధిత వ్యక్తులపై అవసరమైన కేసులు నమోదు చేసి,అత్యవసర వస్తువుల చట్టం (ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్) సెక్షన్ 6ఎ కింద చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ,ఇలాంటి అక్రమాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు డిటి భద్రునాయక్,వేణుగోపాల్,సదానందం పాల్గొన్నారు.

# భాజపా నేత రవి నాయక్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన రాగిరి మోహన్ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), మార్చి12:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవి నాయక్ జన్మదిన వేడుకలు గురువారం నాచారంలో కార్యకర్తల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా భాజపా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రవి నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించిన మోహన్ రెడ్డి, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని,రాబోయే రోజుల్లో రవి నాయక్ రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవి నాయక్‌కు పూలమాలలతో శుభాకాంక్షలు అందజేశారు.

## బక్కి అశోక్‌ని పరామర్శించిన నెక్కొండ మండల కాంగ్రెస్ సర్పంచ్‌లు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ లో ఇటీవల నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కాలు కి గాయం కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా,సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారుపల్లి వినాయకుమారి,గుండ్రపల్లి సర్పంచ్ బొల్ల యాదాలక్ష్మి,అప్పలరావు పేటమాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, అప్పలరావుపేట 7వ వార్డ్ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్,ఉడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొడకండ్లలో వివాహ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 12:** పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండలం చెరువు ముందు తండాలో గురువారం జరిగిన వివాహ వేడుకలకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆహ్వానం మేరకు, ఆయన అన్న కుమార్తె సంగీత చందూలాల్‌ల వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన వధూవరులపై అక్షతలు వేసి, వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలను ఆమె ఆత్మీయంగా పలకరించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వధూవరుల బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాస అంజిరెడ్డిని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి



**తొలి అక్షరం/వలిగొండ మార్చ్ 12:** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు యాస అంజిరెడ్డి మాతృమూర్తి మరణించగా వారి కుటుంబాన్ని గురువారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి పరామర్శించారు. ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆర్టిఓ యాస శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కిషన్ రావు



**తొలి అక్షరం/నడికూడ,మార్చి 12:** తెలంగాణ రైతు రక్షణ సమితి కమలాపూర్ మండల అధ్యక్షులు శనిగరం గ్రామవాసి అయిన నూనె రమేష్ -రజిత దంపతుల ఏకైక పుత్రిక నిహా -ప్రమోద్ వివాహ మహోత్సవం నడికూడా మండల కేంద్రంలోని మారుతి గార్డెన్‌లో ఘనంగా జరిగగా ఈ కార్యక్రమానికి రైతు రక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, నడికుడ మండల అధ్యక్షులు వాంకే రాజు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.


# ఖాకీ డ్రెస్సులో కర్తవ్య సింహం... గోసేవలో మమతా హృదయం!

**ఇనుగుర్తి గడ్డపై పోలీస్ అధికారి వెంకన్న పటేల్ సేంద్రియ సాగు ఆదర్శం**

**విధి నిర్వహణలో నేరస్తులకు వణుకు.. మట్టిలో రైతుబిడ్డగా ప్రకృతి సాగు**

**గోవు ఆధారిత వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఆహారం సమగ్ర సాగుతో కొత్త దారి**

**"33 కోట్ల దేవతల ఆశీస్సులే నా బలం" అంటూ గోసేవకు అంకితమైన పోలీస్ అధికారి**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 12 :** ఇనుగుర్తి (మహబూబాబాద్ జిల్లా):ఖాకీ యూనిఫామ్‌లో విధి నిర్వహణలో ఉంటే నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టించే పోలీస్ అధికారిడ కానీ అదే వ్యక్తి సొంత ఊరి మట్టిలో అడుగుపెడితే అచ్చమైన రైతుబిడ్డగా మారిపోతాడు. విధి పట్ల కఠినత, ప్రకృతి పట్ల మమకారం ఈ రెండు లక్షణాలను సమన్వయం చేస్తూ జీవిస్తున్న వ్యక్తి పోలీస్ అధికారి వెంకన్న పటేల్. తన స్వగ్రామమైన ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గడ్డపై ఆయన చేస్తున్న సేంద్రియ వ్యవసాయం ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. రసాయన ఎరువులు, పురుగుమందులకు పూర్తిగా దూరంగా ఉంటూ కేవలం గోవు ఆధారిత వ్యవసాయాన్ని వెంకన్న పటేల్ అనుసరిస్తున్నారు. గోవు పేడ, మూత్రంతో తయారయ్యే సేంద్రియ ఎరువులను ఉపయోగించి మామిడి తోటలు, కూరగాయలను పండిస్తున్నారు. అంతేకాకుండా చేపల పెంపకం, కోళ్ల పెంపకం, పశుసంవర్ధకాన్ని కలిపిన సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ ఒక రైతు కుటుంబానికి అవసరమైన అనేక అవసరాలను తన పొలంలోనే తీర్చుకుంటున్నారు. నాణ్యమైన దేశీ విత్తనాలను సంరక్షిస్తూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని అందించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు.ప్రకృతి పట్ల అపారమైన ప్రేమతో పాటు గోసేవను జీవిత విధానంగా స్వీకరించిన వెంకన్న పటేల్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో తన ఆవులతో గడుపుతుంటారు. మూగజీవులు చూపించే ప్రేమలోనే నిజమైన ఆనందం దాగి ఉందని ఆయన నమ్మకం.ఈ సందర్భంగా వెంకన్న పటేల్ మాట్లాడుతూ,"ప్రస్తుత సమాజంలో మనిషి స్వార్థంగా ఆలోచిస్తున్నాడు. కానీ మూగజీవులు చూపించే ప్రేమ అమూల్యం. నా ఆరోగ్యం, ఆనందం, ఆస్తి అన్నీ ఈ గోమాతలోనే ఉన్నాయి. నేను పొలంలోకి అడుగుపెడితే నా ఆవులు చూపించే ఆప్యాయతే నాకు నిజమైన సంతోషం. మన పెద్దలు చెప్పినట్టు 33 కోట్ల దేవతలు ఆవులోనే ఉన్నారని నేను నమ్ముతాను. ప్రతి రైతు కనీసం ఒక ఆవును పెంచుకుంటే కుటుంబ ఆరోగ్యం, వ్యవసాయం రెండూ కాపాడబడతాయి" అని అన్నారు.ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఖాళీ సమయాల్లో పొలంలో శ్రమిస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న వెంకన్న పటేల్ కృషిని చూసి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖాకీ డ్రెస్‌లో ప్రజల రక్షణడ మట్టిలో ప్రకృతి సంరక్షణ ఈ రెండు లక్ష్యాలను సమానంగా ముందుకు తీసుకెళ్తున్న ఆయన నిజంగా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

# లక్షలవ్యయంతో బస్టాండ్ నిర్మాణం - బస్సులు మాత్రం రావడంలేదు

**● బస్సులు రావాలని ఉద్దేశంతో లక్షల రూపాయల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దాత. ● దాత ఇచ్చిన ఆశయం వృధా... బస్సు ఎక్కాలంటే మూడు కిలోమీటర్లను నడవాల్సిందే.**



**తొలి అక్షరం/పినపాక ,మార్చి 12 :** ఇ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన బస్టాండ్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. సుమారు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బస్టాండ్‌కు ఉదయం మూడున్నర గంటలకు వచ్చే గుంటూరు బస్సు తప్ప ఇతర బస్సులు రావడం లేదు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సుమారు పది వేల జనాభా ఉన్న ఇ బయ్యారం గ్రామంతో పాటు చుట్టుపక్కల మరో ఏడు గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 15 వేల మంది ప్రజలు ఈ బస్టాండ్‌పై ఆధారపడాల్సి ఉంది. గ్రామపంచాయతీ సమీపంలో ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌ను నిర్మించినప్పటికీ ప్రస్తుతం అది ఉపయోగం లేకుండా మారింది.సుమారు 20 సంవత్సరాల క్రితం రహదారి సౌకర్యం లేకపోవడంతో బస్సులు నిలిపివేశారని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం బస్టాండ్ వరకు డబుల్ రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ బస్సులు మాత్రం అక్కడికి రాకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. బస్టాండ్‌కు చేరుకోవాలంటే ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. అక్కడికి అప్పుడప్పుడు వరంగల్ డిపో బస్సులు తప్ప మరే బస్సులు రావడం లేదు. ఎక్కువగా ప్రయాణం చేయాలంటే ఇ బయ్యారం క్రాస్ రోడ్ వరకు వెళ్లాల్సి వస్తోంది. అది సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ బస్టాండ్ నిర్మాణం కోసం గుండు సమ్మయ్య , వారి కుటుంబ సభ్యులు లక్షల రూపాయల విలువైన స్థలాన్ని విరాళంగా ఆర్టీసీ అధికారులకు ఇచ్చారు. అయితే ప్రస్తుతం ఆ స్థలం మరియు బస్టాండ్ వినియోగం లేకుండా ఉండటం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి - డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ



విద్యార్థులతో ప్రతిజ్ఞ ఈగల్ ఫోర్స్ , డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి



**తొలి అక్షరం/పినపాక ,మార్చి 12 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలనప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా పినపాక మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సురేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా బయ్యారం క్రాస్ రోడ్డునుంచి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవిద్య, రాధిక, ఎక్సలెంట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులతో కలిసి డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతా మని తెలిపారు. మండల తహశీల్దార్ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, సీఐ వెంకటేశ్వరరావు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కొమరం నాగయ్య, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

# లక్ష్యసాధనతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: హెచ్.ఎం. పినగాని కళాధర్



పి.ఎమ్.శ్రీ జెడ్పిహెచ్ఎస్ అవుతాపురంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 12 :**విద్యార్థి జీవితంలో పాఠశాల దశ అత్యంత కీలకమైనదని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని అవుతాపురం పి.ఎమ్.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పినగాని కళాధర్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం పాఠశాల ఆవరణలో 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం (ఫేర్వెల్ పార్టీ) ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెచ్.ఎం. కళాధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, దానిని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల జీవితం మధురమైన జ్ఞాపకమని, ఇక్కడ నేర్చుకున్న విలువలు జీవితాంతం తోడుంటాయని, పరీక్షలంటే భయం వద్దని, ప్రశాంతమైన ఆలోచనలతో ఉండి పరీక్షలు రాసి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,మీరు బయట సమాజంలో ఎంతటి ఉన్నత స్థితికి చేరుకుంటే మాకు అంతటి గౌరవం లభిస్తుంది. మీరు పదవ తరగతి పూర్తి చేసి పై చదువుల కోసం ఈ పాఠశాల దాటి వెళ్తున్నా, మాకు మీపై ఉన్న బాధ్యత తీరిపోదు. భవిష్యత్తులో మీరు ఏ కోర్సు ఎంచుకోవాలి? ఏ కాలేజీలో చేరాలి? లేదా కెరీర్ పరంగా ఎలాంటి సందేహాలు ఉన్నా, ఎప్పుడైనా పాఠశాలకు వచ్చి మమ్మల్ని సంప్రదించవచ్చు అని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. పినగాని కళాధర్ గారితో పాటు ఉపాధ్యాయులు రవి కుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను తదితరులు మాట్లాడుతూ విద్య అంటే కేవలం మార్కుల కోసమే కాకుండా, జ్ఞానాన్ని నేర్చుకోవాలని, మంచి మార్గంలో నడవాలని , ఏర్పాటు చేసుకున్న లక్ష్యం కోసం కష్టపడాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని, పరీక్షల్లో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడటమే గురువులకు నిజమైన గురుదక్షిణ అని తెలియచేశారు.అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయుల బోధనను, పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు. క్రమశిక్షణతో తీర్చిదిద్దిన గురువులను విడిచి వెళ్లడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు చాటుకున్నారు. తమ పిల్లలు క్రమశిక్షణతో చదువుకోవడమే కాకుండా, గురువుల పట్ల చూపిస్తున్న గౌరవం చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విలువలు కూడా లభిస్తున్నాయని వారు కొనియాడారు. తల్లిదండ్రుల , గురువుల దీవెనలు తీసుకొని వారి చేతుల మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాంక్షిస్తూ వారి తల్లిదండ్రుల చేతుల మీదుగానే హాల్ టికెట్లను అందిస్తున్నట్లు హెచ్ఎం కళాధర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహా రావు, సింహాద్రి, డి.కె. వెంకటేశ్వర్లు, నర్సయ్య, మహబూబ్ అలీ, సురేందర్, సమ్మయ్య, సోమయ్య, రామతార, శిల్ప, అజయ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మార్చి12:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావును తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డా.వన్నాల వెంకటరమణ మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు.గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్,రామచందర్ రావుకు , రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 9-10 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలందించారు.వన్నాల వెంకటరమణ వృత్తిరిత్య డాక్టర్. వీరు ఎం.డి.ఎస్, పి.హెచ్.డి దంతవైద్య నిపుణులుగా ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమదైన విశిష్ట సేవలందించారు. అంతేకాకుండా డా.వన్నాల వెంకట రమణ ఇరవై ఏళ్లుగా వాక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సుమారుగా 500 కుటుంబాలకు ప్రతీ నెల 10 కిలోల సన్నబియ్యం, తల్లి/తండ్రిని కోల్పోయిన, అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పాఠశాల, కళాశాల ఫీజులు కడుతూ ఎందరో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్షా సామగ్రిని అందజేస్తూ పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా సహకరిస్తు ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# హార్దిక్ పాండ్యాపై కేసు నమోదు..

భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాపై జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో పుణే పోలీసులకు ఫిర్యాదు నమోదైంది. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో అడ్వకేట్ వజీద్ ఖాన్ ఈ ఫిర్యాదు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం భారత జట్టు విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం హార్దిక్ పాండ్యా జాతీయ త్రివర్ణ పతాకాన్ని తన శరీరానికి చుట్టుకొని మైదానంలో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ చర్య భారత జాతీయ జెండా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ పౌరులందరికీ జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇక క్రికెట్ పరంగా చూస్తే టీ20 వరల్డ్ కప్ 2026లో హార్దిక్ పాండ్యా అద్భుత ప్రదర్శన కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ కీలక పాత్ర పోషించారు. టోర్నమెంట్ మొత్తం మీద ఆయన తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో పాటు రెండు అర్ధశతకాలు కూడా నమోదు చేశారు. ముఖ్యంగా నమీబియాపై జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో 52 పరుగులు చేసి జట్టుకు కీలక విజయాన్ని అందించారు. పాండ్యా ప్రదర్శనను గుర్తించిన ఐసీసీ అతన్ని 2026 టీ20 వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో చోటు కల్పించింది. ఇది అతని ఆల్‌రౌండ్ ప్రతిభకు మరో గుర్తింపుగా భావిస్తున్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఇక మొత్తంగా మూడు సార్లు ఈ టైటిల్‌ను గెలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. 2007లో తొలి టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్, ఇప్పుడు మళ్లీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# తొలి పోరులో బెంగళూరుతో హైదరాబాద్ ఢీ!

**ఐపీఎల్ 2026 సమరానికి షెడ్యూల్ ఖరారు**

**డిఫెండింగ్ ఛాంపియన్‌తోనే ఆరంభం**

**బెంగళూరు వేదికపై కొనసాగుతున్న సస్పెన్స్**



క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్‌కు నగారా మోగింది. టాటా ఐపీఎల్ 2026 తొలి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం విడుదల చేసింది. మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు జరగనున్న మొదటి దశలో మొత్తం 20 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాతే ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు ప్రకటించింది. మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్న ఆరంభ వేడుకల అనంతరం తొలి పోరు ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. సొంత గడ్డపై ఆర్‌సీబీ బోణీ కొట్టాలని చూస్తుండగా, హైదరాబాద్ తమ సత్తా చాటేందుకు సిద్ధమైంది. మరుసటి రోజు ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఢీకొంటాయి. తొలి దశలో మొత్తం నాలుగు డబుల్ హెడర్ అంటే రోజుకు రెండు మ్యాచ్‌లు మ్యాచ్‌లు ఉన్నాయి. మధ్యాహ్నం మ్యాచ్‌లు 3:30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 4న సీజన్‌లో తొలి డబుల్ హెడర్ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీ వర్సెస్ ముంబై, రాత్రి గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీజన్‌లో మ్యాచ్‌లు బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ చండీగఢ్, లక్నో, కోల్‌కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబా, హైదరాబాద్‌లలో జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ తమ తొలి హోమ్ మ్యాచ్‌లను గౌహతిలో ఆడనుంది. అక్కడ చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. పంజాబ్ కింగ్స్ తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లోని పీసీఏ స్టేడియంలో ఆడుతుంది. ఆర్‌సీబీకి బెంగళూరుతో పాటు రాయ్‌పూర్ రెండో హోమ్ గ్రౌండ్‌గా ఉండగా, పంజాబ్ కింగ్స్ ధర్మశాలలో, రాజస్థాన్ రాయల్స్ జైపూర్‌లో కూడా తమ హోమ్ మ్యాచ్‌లను ఆడనున్నా యి. అయితే బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లు కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ క్లియరె న్స్‌పై ఆధారపడి ఉన్నాయి. మార్చి 13న ఈ కమిటీ చిన్నస్వామి స్టేడియాన్ని సందర్శించి, మ్యాచ్ నిర్వహ ణకు ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలిస్తుంది. పూర్తిస్థాయి మాక్ డెమాన్స్ట్రేషన్ తర్వాతే బెంగళూరు వేదికపై తుది నిర్ణయం వెలువడనుంది.

# హైదరాబాద్‌కు ఒకే ఒక్క హోమ్ మ్యాచ్ ఉండటం సమస్యే...

- **టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా**



ఐపీఎల్ 2026 ఫస్ట్ ఫేజ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఒకే ఒక్క హోమ్ మ్యాచ్ ఉండటం ఇబ్బంది కలిగిచే విషయమేనని టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు గుజరాత్ టైటాన్స్‌కు కూడా ఒక్క హోమ్ మ్యాచ్ ఉందని తెలిపాడు. ఐపీఎల్ 2026 షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌నే వెల్లడించింది. మార్చి 28 నుంచి ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) తలపడనుంది. ఈ ఫస్ట్ ఫేజ్ షెడ్యూల్ ఆరెంజ్ ఆర్మీ మొత్తం 4 మ్యాచ్‌లు ఆడనుండగా.. ఇందులో ఒక్కటి మాత్రమే హైదరాబాద్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. అయితే ఈ టోర్నీ ఆరంభంలోనే ఎక్కువ మ్యాచ్‌లు ఇతర వేదికల్లో ఆడాల్సి రావడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సమస్యగా మారుతుందని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ షెడ్యూల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. సన్‌రైజర్స్ మ్యాచ్‌ల గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బ్యాటింగ్‌కు అనుకూలించే ఫ్లాట్ పిచ్‌లు అవసరం. గత సీజన్‌లో సొంత మైదానంలో కూడా వారికి ఆశించిన పిచ్‌లు దక్కలేదు. ఈ సారి పరిస్థితి మరింత భిన్నంగా ఉంది. ఆరంభంలో కేవలం ఒకే ఒక మ్యాచ్ హోమ్ గ్రౌండ్‌లో ఆడనుంది. హైదరాబాద్ దూకుడుగా సీజన్ ప్రారంభించాలంటే మంచి బ్యాటింగ్ పిచ్ అవసరం. చిన్నస్వామిలో ఆ అవకాశం ఉంటుంది.




# అర్ష్‌దీప్ సింగ్‌ను వెనకేసుకొచ్చిన గంభీర్..!

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ మరియు మిచెల్ మధ్య జరిగిన వాగ్వాదంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్.. మిచెల్‌కు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నాడు గంభీర్. మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం క్షమాపణ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఈ విషయంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. దేశం కోసం ఆడేటప్పుడు ఆటగాళ్లు దూకుడుగా ఉండటం సహజమని అన్నారు. వరుసగా రెండు సిక్సర్లు కొట్టినప్పుడు బౌలర్ నుంచి ప్రతిస్పందన రావడం సాధారణమని.. క్షమాపణ చెప్పకపోయినా ఎలాంటి సమస్య ఉండదని గంభీర్ అభిప్రాయపడ్డారు. అలాగే గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగేవని, అయితే ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా ప్రతి చిన్న విషయం కూడా పెద్దగా మారుతోందని గంభీర్ వ్యాఖ్యానించారు. ఇక ఈ ఘటన తర్వాత ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) అర్ష్‌దీప్ సింగ్‌పై మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించింది. అదేవిధంగా ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. అయితే గత 24 నెలల్లో ఇది మొదటి తప్పు కావడంతో అతనిపై పెద్ద శిక్ష విధించలేదు.

# తొలి వన్డేలో పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ




టీ20 వరల్డ్ కప్‌లో సెమీస్ చేరకుండా ఇంటిముఖం పట్టిన పాకిస్థాన్ టీమ్.. ఈ సారి బంగ్లాదేశ్ చేతిలో దారుణంగా పరువు పోగొట్టుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆతిథ్య బంగ్లాదేశ్ అదిరిపోయే బోణీ కొట్టింది. బుధవారం షేర్-ఎ-బంగ్లా స్టేడియంలో జరిగిన మొదటి వన్డేలో 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. బంగ్లా బౌలర్ నహీద్ రానా నిప్పులు చెరిగే బౌలింగ్‌తో పాక్ బ్యాటింగ్ నడ్డి విరవగా.. బ్యాటింగ్‌లో తాంజిద్ హసన్ మెరుపు హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించాడు. మొదట టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని బౌలర్లు సరైనదని నిరూపిస్తూ బంగ్లా బౌలర్లు రెచ్చిపోయారు. టీ20 వరల్డ్ కప్ ఆడలేదనే కసిని మొత్తం తీర్చుకున్నట్లు అనిపించింది. ముఖ్యంగా యువ పేసర్ నహీద్ రానా.. అద్భుత స్పెల్‌తో పాక్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. పాకిస్థాన్ 30.4 ఓవర్లలో కేవలం 114 పరుగులకే కుప్పకూలింది. పాక్ జట్టులో ఫహీమ్ అష్రఫ్ (37), ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (27) మినహా ఎవరూ రెండంకెల స్కోరును దాటలేకపోయారు. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్ (10), సల్మాన్ అఘా (5) వంటి కీలక ఆటగాళ్లు విఫలం అయ్యారు. నహీద్ రానా 7 ఓవర్లలో 24 పరుగులే ఇచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టగా.. కెప్టెన్ మిరాజ్ 3 వికెట్లు తీశాడు. తస్కిన్ అహ్మద్, ముస్తఫిజుర్ రెహ్మాన్ చెరో వికెట్ తీశారు.అనంతరం 115 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్.. కేవలం 15.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ తాంజిద్ హసన్ కేవలం 42 బంతుల్లోనే 5 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 67 పరుగులతో జట్టును గెలిపించాడు.


వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో 27 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహమ్మద్ వసీంలకు తలో వికెట్ దక్కింది.

# టీ20 టీమ్ కెప్టెన్‌గా సంజూ శాంసన్..



సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలుపుతో టీమిండియా సంబరాల్లో మునిగిపోయింది. మూడుసార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ నిలవగా.. సొంతగడ్డపై టైటిల్ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు క్రియేట్ చేసింది. 2024 వరల్డ్ కప్ విజయం తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్లు రిటైర్‌మెంట్ ప్రకటనతో యువ జట్టు ఎలా ఆడుతుందో అని అనుమానాలు ఉన్నా.. అన్ని ఫటాపంచల్ చేస్తూ విశ్వవిజేతగా నిలిచింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు అందుకున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పటివరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా నిలిచాడు. ఇక భవిష్యత్ ప్లానింగ్స్ గురించి ప్రస్తుతం చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి సూర్యకు 37 ఏళ్లు వస్తాయి. అప్పటివరకు టీమ్‌లో ఉన్నా.. కెప్టెన్‌గా కొనసాగుతాడా లేదా అనేది అనుమానమే. ప్రస్తుతం ఉన్న టీమ్‌లో కెప్టెన్సీ రేసులో చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. ముందు వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు మారుమోగిపోతుంది. టీ20 వరల్డ్ కప్ సూపర్-8 ఆఖరి మ్యాచ్ నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలతో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఉండడం.. టీమ్‌లో సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడు సంజూనే అని మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీ అంశంపై భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా కెప్టెన్సీకి సంజూ శాంసన్ బలమైన పోటీదారుడని చెప్పాడు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అనుభవం, అవగాహన ఉందని అన్నాడు. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా సంజూ నిర్ణయాలు తీసుకోగలడని పేర్కొన్నాడు. సూర్య తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం కష్టమైనా.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని అన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని.. బౌలింగ్‌లో మార్పులు.. సరైన ప్లేయర్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు మద్దతుగా ఉండడం ఇవన్నీ ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసి ఉండాలన్నాడు. "సంజూ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను. సూర్య రిటైర్‌మెంటె ప్రకటిస్తే.. సంజూ ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌ను 2022 ఫైనల్‌కు నడిపించాడు. సంజూ వయస్సు కేవలం 31 సంవత్సరాలు. టీమిండియా తదుపరి కెప్టెన్ కావచ్చు" అని కైఫ్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం టీమ్‌లో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించి.. మళ్లీ తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు తక్కువే. మిగిలిన వారందరితో పోల్చినా.. సంజూనే బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ప్లేయర్లు కూడా అంటున్నారు.

# లుక్‌తో అంచనాలు పెంచుతున్న చైతూ



'తండేల్' సినిమా సూపర్ హిట్ తర్వాత నాగ చైతన్య కెరీర్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన ఎంపిక కూడా అలాగే అనిపిస్తుంది. చాలా కాలంగా ఎదురు చూస్తున్న నాగచైతన్య మూవీ అప్‌డేట్ వచ్చింది. విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య హీరోగా వృషకర్మ రూపొందుతున్న విషయం తెల్సిందే. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో నాగ చైతన్య లుక్ పై ఇటీవలే క్లారిటీ వచ్చింది. ఇప్పటి వరకు చైతన్యను చూడని విధంగా దర్శకుడు కార్తీక్ చూపించబోతున్నాడు. అంతే కాకుండా నాగ చైతన్య యొక్క గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమా పూర్తి విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. విరూపాక్ష సినిమాకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు కార్తీక్ ఈ సినిమాను రూపొందించే పనిలో ఉన్నాడని తెలుస్తోంది. తాజాగా నాగ చైతన్య షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బీయింగ్ అర్జున్ అంటూ జిమ్‌లో డంబెల్స్‌తో వర్కౌట్ చేస్తున్న ఫోటోలను షేర్ చేయడంతో పాటు, ఆన్ సెట్ ఫోటోలు, సినిమాలోని లుక్ ను రివీల్ చేయడం ద్వారా నాగ చైతన్య మరోసారి సినిమా గురించి చర్చ జరిగేలా చేశాడు. అర్జున్ పాత్ర కోసం నాగ చైతన్య ఎంతగానో కష్టపడుతున్నాడు. జిమ్‌లో ఆయన వర్కౌట్స్ గంటల పాటు సాగుతున్నట్లు ట్రైనర్ చెప్పుకొచ్చాడు. ఇప్పటికే నాగ చైతన్య సిక్స్ ప్యాక్ బాడీతో చాలా ఫిట్ గా కనిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా ఫిట్‌గా నాగ చైతన్య కనిపిస్తున్నాడు అంటూ ఈ ఫోటోలకు అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. నాగ చైతన్య లుక్ కి అంతా ఫిదా కావడం మాత్రమే కాకుండా వృషకర్మ సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి.తండేల్ సినిమా తర్వాత.. సాధారణంగా నాగ చైతన్య అనగానే ఒక సాఫ్ట్ కార్నర్ కుర్రాడు గుర్తుకు వస్తాడు. కానీ ఈ సినిమా తర్వాత మొత్తం మారబోతుంది. తండేల్‌తో కొంత వరకు తన ఇమేజ్‌ను మార్చుకున్న నాగ చైతన్య ఇప్పుడు పూర్తిగా తన ఇమేజ్ ను మార్చుకునే పనిలో ఉన్నాడట. పూర్తి స్థాయి యాక్షన్ సినిమాలు గతంలో చేసిన నాగ చైతన్య, అందుకు తగ్గ ఫిజిక్ ను ట్రై చేయలేదు. కానీ ఈసారి పాత్రలకు తగ్గట్లుగా ఫిజిక్ ను రెడీ చేసుకుంటూ, తన అభిమానులను నూటికి నూరు శాతం సంతృప్తి పరచడం కోసమే అన్నట్లుగా నాగ చైతన్య సినిమాలకు రెడీ అవుతున్న తీరు చూస్తుంటే ముచ్చటేస్తుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. ఈ మధ్య కాలంలో నాగ చైతన్య సినిమాల సంఖ్య తగ్గించినప్పటికీ క్వాలిటీ పెంచాడనే టాక్ కూడా ఉంది. మరో వంద కోట్ల మూవీ లోడ్ కావాలి అంటే ఇంతకు మించి అన్నట్లుగా నాగ చైతన్య కష్టపడాల్సిందే అంటూ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.


వృషకర్మ సినిమా నిర్మాణంలో సుకుమార్ భాగస్వామ్యం కావడంతో పాటు, ఆయన స్క్రిప్ట్ వర్క్ సలహాలు కచ్చితంగా వర్కౌట్ అవుతాయనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. విభిన్న చిత్రాలతో దర్శకుడు కార్తీక్ దండు ముందు ముందు స్టార్ దర్శకుల జాబితాలో చేరబోతున్నాడనే విశ్వాసం కూడా వ్యక్తం అవుతోంది. మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. సినిమా ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా అని అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాతో నాగ చైతన్య బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటడం ఖాయం. వంద కోట్లతో మరోసారి బాక్సాఫీస్ ను నాగ చైతన్య షేక్ చేయాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు చైతూ జిమ్ లో కసరత్తులు చేస్తున్నట్లుగా అనిపిస్తోంది.

# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్



ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై–వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్స్ట్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

# డిఫరెంట్‌గా దీవానా మూవీ టీజర్




టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్టిబ్యూషన్ చేస్తుంది.

# అక్షయ్ కుమార్ భూత్ బంగ్లా టీజర్ విడుదల

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్–కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు.



# బేబీ పింక్ లెహంగాలో ఆకట్టుకుంటున్న బేబమ్మ..

ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఎక్కువగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ను ఉపయోగిస్తూ తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఒకవైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులకు ఎప్పటికప్పుడు చేరువలో ఉండడానికి గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తూ మరీ.. వాటిని షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మొదటి సినిమాతోనే 100 కోట్ల క్లబ్లో చేరి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.కన్నడ ఇండస్ట్రీకి చెందిన కృతి శెట్టి.. తెలుగులో సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాలో బేబమ్మ క్యారెక్టర్ లో తన పాత్రలో లీనం అయిపోయి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇందులో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా నటించారు. పైగా దర్శకుడికి, ఈ నటీనటులు ఇద్దరికీ కూడా ఈ సినిమా మొదటి సినిమా కావడం గమనార్హం. మొదటి సినిమానే అయినా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వంద కోట్ల క్లబ్లో చేరి మెప్పించారు. పైగా ఈ చిత్రానికి బోలెడు అవార్డులు కూడా లభించాయి. చాశ్రీంశీ =ఘుస – ఎనిమిదేళ్లుగా వేధిస్తున్నారు.. నేనేంటో చూపిస్తా –రష్మిక మందన్న! ఈ సినిమా ఇచ్చిన ఫలితం ఈమెకు వరుసగా అవకాశాలు అందించింది. అలా నానితో కలిసి శ్యామ్ సింగరాయ్, నాగచైతన్య, నాగార్జున కలయికలో వచ్చిన బంగార్రాజు సినిమాలో నాగచైతన్య సరసన నటించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక తర్వాత ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే, అన్నగారు వస్తారు ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా మంచి విజయాన్ని అందించలేదు. కానీ ఇప్పుడు కోలీవుడ్లో బిజీ అయిపోయిన ఈమె.. మరొకవైపు అభిమానులను ఆకట్టుకోవడానికి మీడియాలో బిజీగా మారిపోయింది.

# ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్

ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి.

టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు.

ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు.

